# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 150 పేజీలు - 6 గురువారం 24 ఏప్రిల్ 2025

## 'పహల్గాం' దాడిపై సుప్రీంకోర్టు ఆవేదన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీరులోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. మృతులకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, నివాళులర్పించారు. సంతాప సూచికగా 2నిమిషాల పాటు మౌనం పాటించారు.ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఈదాడిని ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ కూడా దాడిని తీవ్రంగా ఖండించి, బాధితులకు సంఘీభావం తెలిపాయి.





## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో

వివరాలు 2లో

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

● ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది ● 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నా రు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు

వివరాలు 2లో




## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు

వివరాలు 2లో

## ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి



**తొలి అక్షరం/శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే

వివరాలు 2లో



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను, డిప్యూటీ సిఎం డీకే శివ కుమార్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. సింధార్ రాజపుత్ పేరుతో బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు విధానసౌధ స్టేషన్ పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇద్దరు నాయకులను చంపి, వారి మృతదేహాలను రిఫ్రిజిరేటర్, ట్రాలీ బ్యాగ్‌లో నింపుతామని మెయిల్ లో హెచ్చరించారు.ఈమెయిల్ ప్రకారం.. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించలేదని రాజ్‌పుత్ పేర్కొన్నాడు. ప్రభాకర్ వెంటనే డబ్బును తిరిగి ఇవ్వాలని, అలా చేయకపోతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చంపేస్తామని వార్నింగ్ ఇచ్చాడు. దీంతో బెదిరింపు ఇమెయిల్ పై ఉన్నత స్థాయి పోలీసు బృందం దర్యాప్తును ప్రారంభించింది.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**తొలి అక్షరం/వరంగల్,ఏప్రిల్ 23:** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు

వివరాలు 2లో




## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా

వివరాలు 2లో

## అందరి ఆమోదంతోనే భూ భారతి

- భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/సూర్యాపేట,ఏప్రిల్ 23:** భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థం కోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో

వివరాలు 2లో

తొలి అక్షరం

గురువారం 24 ఏప్రిల్ 2025

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

– సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు– వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు– చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు– వేసేందుకు ఏర్పాట్లు– చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ– చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు– చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు– చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు–దిట్టమైన ఏర్పాట్లు– చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

### - న్యాయమూర్తి ఆదేశాలు

**తొలి అక్షరం/సంగారెడ్డి,ఏప్రిల్ 23:** చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అధికారులు

**తొలి అక్షరం/పెద్దపల్లి,ఏప్రిల్ 23:** అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగళాలు చిక్కాయి. పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎస్ఆర్ఎస్పీ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్.. ఓ ఉద్యోగి సెలవు విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఉద్యోగి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో పక్కా ప్లాన్ ప్రకారం.. సదరు ఉద్యోగి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరు అధికారులను పట్టు–కున్నారు. వారిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

### - ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు–ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు–న్నాము అని ఒవైసీ అన్నారు.

## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

## ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు.మృతుల్లోఇద్దరువిదేశీయులుఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటి పేజీ తరువాయి)

పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు– చేశామని చెప్పారు. 30–40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు–, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ–ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## అందరి ఆమోదంతోనే భూభారతి

(మొదటి పేజీ తరువాయి)


వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు– చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు–ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు–వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రొసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు– , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.



## వీరే ఆ టెర్రరిస్టులు



**తొలి అక్షరం/కశ్మీర్,ఏప్రిల్ 23:** కశ్మీర్ ఫహల్గామ్‌లో ఇటీవల నరమేథం సాగించినట్లు అనుమానిస్తున్న ఉగ్రవాదులు ముగ్గురి ఊహాచిత్రాలను (స్కెచ్) జమ్మూ కశ్మీర్ పోలీసులు బుధవారం విడుదల చేశారు. వీరికి సంబంధించిన వివరాలు , ఆచూకి ఉంటే తమకు తెలియచేయాలని ప్రకటన వెలువరించారు. మంగళవారం ముష్కరులు జరిపిన అతి సమీపపు కాల్పుల్లో 26 మంది మృతి చెందారు. వీరిలో ఎక్కువగా పర్యాటకులే ఉన్నారు. రెండు మూడు రకాల స్కెచ్‌లను , ఘటనాస్థలిలోని ప్రత్యక్ష సాక్షుల కథనాల మేరకు ఇప్పుడు విడుదల చేశారు. ఉగ్రవాదుల మూకను పట్టుకోవడానికి పోలీసు బలగాల దర్యాప్తు ముమ్మరం అయింది. ఉగ్రవాదులు ముగ్గురూ యువకులే. వీరిలో నూనుగు మీసాలు, చిన్నపాటి గడ్డంతో ఉన్నవాడు కూడా ఒక్కడున్నాడు. ఈ ఉగ్రవాద అనుమానితుల పేర్లు అసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూ తల్హా అని , వీరికి మూసా, యూనస్, అసిఫ్ అనే మారు పేర్లు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు.కశ్మీర్‌లో ఇంతకు ముందు జరిగిన పలు ఉగ్రవాద దాడుల వెనుక వీరు ఉన్నట్లు, ఇప్పుడు జరిపింది వీరి చర్యలలో పరాకాష్ట వంటిదని వివరించారు. పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా కొత్తగా పుట్టుకొచ్చిన ది రెసిస్టెంట్స్ ఫోర్స్ ( ఆర్ఎఫ్)కు చెందిన వారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఫహల్గామ్‌లోని బైసారన్ పర్యాటక పచ్చికమైదానాలలో వీరు రక్తపాతం సృష్టించి వెళ్లారు. నిషేధిత లష్కరే తోయిబా ఆగకుండా జరుపుతున్న ఉగ్రవాద దాడుల జాబితాలో ఇప్పుడు ఈ ఘటన కూడా చేరింది. స్కెచ్‌లను కేంద్రీయ భద్రతా బలగాలు , నిఘా సంస్థలు కూడా ధృవీకరించాయి. ఈ ముగ్గురిలో ఒక్కడు హతుడైనట్లు ప్రకటించారు. మిగతా ఇద్దరిని పట్టుకుంటే దాడి వివరాలు, పాకిస్థాన్ లోగుట్టు తెలిసేందుకు వీలుంటుంది. ఫహల్గామ్ ఇతర ప్రాంతాలలో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతంలోనే మరి కొందరు ఉగ్రవాదులు పొంచి ఉన్నట్లు, మరిన్ని దాడులను చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడైంది.ఇప్పుడు లభ్యమైన స్కెచ్‌లు గత ఏడాది చివరిలో హతుడైన లష్కరే ఉగ్రవాది జునాయిడ్ అహ్మద్ భట్ సెల్‌ఫోన్‌లో కన్పించిన ఫోటో ఆధారంగా ఈ స్కెచ్ రూపొందించారు. డిసెంబర్ నుంచి కూడా ఉగ్రవాదులు జట్లు జట్లుగా ఈ ప్రాంతంలోనే సంచరిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. ఇప్పుడు వేసవిలో పర్యాటకులు ఎక్కువగా ఉన్న సమయం చూసుకుని , ఈ ప్రాంతంలో దాడికి దిగినట్లు వెల్లడవుతోంది. చుట్టుపక్కల ఉండే అత్యంత దుర్భేధ్యమైన ఫహల్గామ్ కొండలలోనే ఆరుగురు వరకూ ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించారు. వీరిని వెలుపలికి రప్పించేందుకు బలగాలు రంగంలోకి దిగాయి.

# భూభారతి చట్టం- 2025 అవగాహన సదస్సు






**తొలి అక్షరం/మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం ఇనుగుర్తి, నెల్లికుదురు మండల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.విరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఏడి ల్యాండ్ సర్వే ఏ.నరసింహమూర్తి, స్థానిక తాసిల్దార్లు రవీందర్, కె రాజు, ఎంపిడిఓలు హరిప్రసాద్, బాలరాజు తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు, ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు.భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వేకేంద్రీకరణలు ) చేయడం జరుగుతుందన్నారు, గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారాలు, అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు.నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు.తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి మాట్లాడుతూ....గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు.రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్,కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు. సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025, మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, పంచాయతీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం





**తొలి అక్షరం/మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్23:** మంగళవారం మధ్యాహ్నం కాశ్మీర్ లోని పహిల్గాం లో భారతీయ పర్యాటకులపై ఉగ్ర ముస్కరులు దాడి చేసి 26 మందిని చంపిన ఘటనను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మూడు కోట్ల సెంటర్లో బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు తర్వాత శాంతియుత వాతావరణం అక్కడ నెలకొన్నదని భావించి సామాన్య పర్యాటకులు తమ వేసవి విడిది కోసం అక్కడికి వెళ్లిన సందర్భంలో ఈ ఘటన లో 26 మంది సామాన్య తెలుగు వారు ఇతర రాష్ట్రాలకు చెందిన భారతీయులు మృత్యువాత పడడం అత్యంత విషాదకరం. ఈ ఘటన వల్ల మన భద్రత వ్యవస్థలో ఉన్న లోపాలను సమీక్షించుకొని ఉగ్రవాద మూకను కట్టడి చేసి దేశ సమగ్రతను సమైక్యతను పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం అదే విధంగా కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు ఉగ్రవాద దాడి వల్ల ఆ మూకలు ఏమీ సాధించలేర ని అది పిరికిపందల చర్య అని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని లోతైన సమగ్ర విచారణ జరపాలని ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని అన్నారు.ఏ మత ఉగ్ర వాదమైన సమాజానికి మానవాళికి చేటు చేస్తుంది తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ విజయసారధి రెడ్డి, పెరుగు కుమార్, వేషపల్లి నవీన్, వరిపల్లి వెంకన్న, తండా సందీప్, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, అనీష్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్,మెతుకు కుమార్, ఓం ప్రకాష్, రఫీ, పాషా, మేక వెంకటేష్,దప్పు శ్రీను, జి రమేష్, యాకయ్య, బాలు పాల్గొన్నారు.

## నేడే బీఆర్ఎస్ నేత డాక్టర్ సోమేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 23:** పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ కీలక నేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు నేడు అనగా బుధవారం గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ కీలక నేతల సమక్షంలో పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిల ఆధ్వర్యంలో తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో 20 సంవత్సరాలు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన పార్టీలో కొనసాగి తన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో మరియు ప్రజలకు అధికార పార్టీలో ఉండి సేవలు అందించాలని ధ్రుడసంకల్పంతో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. పాలకుర్తి నియోజకవర్గం లో సేవ చేయాలనే దుడసంకల్పంతో ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు 40 ఏళ్ల రాజకీయ చాణక్యుని ఓడించి భారీ మెజారిటీతో గెలిచిన వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చేవారు పార్టీలో లేకపోవడం ఏ కాకుండా పక్క వారిపై చాడీలు చెబుతూ నియోజకవర్గ అభివృద్ధి కుంటూ పడిపోయేందుకు ఝాన్సీ రెడ్డిలకు చెడ్డ పేరు తీసుకువచ్చే నేతలే ఉండడం వల్ల ఝాన్సీ రెడ్డి మేడం అందరిని పక్కనపెట్టి అభివృద్ధి కోసం తాపత్రయపడి నన్ను పార్టీలోకి ఆహ్వానించడం నేను ఆ పార్టీలో చేరి పార్టీకి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో వైద్య సేవలు విద్యాసేవలు అందించడమే కాకుండా ఉత్సవ్ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందున్నాడని తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును పార్టీలో చేర్చుకుంటే తొర్రూరు ప్రాంతమే కాకుండా నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పదంలో నడిపిస్తారని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ఈ విషయంపై డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును వివరణ కోరగా 20 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలోనే ఉండి అంతే కాకుండా దయాకర్ రావు తో 18 సంవత్సరాల మీ ప్రయాణంలో ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అడగగా ప్రాంత అభివృద్ధి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికార పార్టీలో ఉంటేనే ఇవి జరుగుతాయని నమ్మి సేవ చేయాలని వచ్చిన ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలకు సలహాలు సూచనలు ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పార్టీలో చేరుతున్నానని తెలిపారు

# భూ సమస్యలను పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్23:** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.బుధవారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు స్థానిక ప్రజలకు భూభారతి చట్టంపై దిశా నిర్దేశం చేశారు.అనంతరం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు అంకితం చేశారని గుర్తుచేశారు.ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూభారతి పోర్టల్ లో ఉండబోతున్నాయి అన్నారు.జూన్ రెండవ తేదీ నుండి లేదా జులై నాటికి సంపూర్ణమైన భూ సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నం అని పైలట్ ప్రాజెక్టుగా తొలి విడతా భూ భారతిని నాలుగు మండలాల్లో చేపట్టామన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి మహేశ్వరం నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు.చట్టాన్ని అమలు చేసే ముందు నిబంధనలు తెలుపకుండా గత ప్రభుత్వ పాలకులు చట్టాలను అమలు చేశారన్నారు. దీనివల్ల చాలా కుటుంబాలు ఇబ్బందులకు గురైనాయి అని, పాత పహానిలు కాస్తు కాలం తీసివేసి పట్టాదారుడు రైతుల మధ్య గొడవలు కేసులకు దారి తీసింది అన్నారు.



## వరంగల్ సభకు ఎడ్లబండ్లతో వస్తున్న రైతులకు స్వాగతం పలికిన మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 23:** ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సూర్యాపేట నియోజకవర్గ ఆత్మకూర్‌లోని నరసింపేట, రామోజీ తండా , ఆత్మకూర్ రైతులు స్వచ్ఛందంగా ఎడ్ల బండ్లు కట్టుకొని బయలుదేరి డోర్నకల్‌లోని దంతాలపల్లి గ్రామం చేరుకోగా ,ఎడ్ల బండ్లతో వచ్చిన రైతులకు స్వాగతం పలికి వారికి అరటిపండ్లు అందించి కేసీఆర్ పాలనలో రైతులకు జరిగిన మేలు గురించి కాసేపు ముచ్చటించి,ఎండ ఎక్కువ ఉన్నందున క్షేమంగా పలు జాగ్రత్తలు పాటిస్తూ సభస్థలి చేరుకోవలని పలు సూచనలు చేసి, జై తెలంగాణ నినాదాలతో వారిలో నూతన ఉత్సహాన్ని నింపిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ పాల్గొన్న నరసింహులపేట బి ఆర్ ఎస్ నాయ కులు బండ బిక్షం రెడ్డి,మాధ వెంకన్న,గండి సతీష్,లింగయ్య గౌడ్,యాకన్న,ఆత్మకూర్ రైతులు బొల్లా వెంకట్ రెడ్డి,తంగేళ్ల శ్రీనివాస్ రెడ్డి, గంధం నరసయ్య,మధుసూదన్ రెడ్డి,రాములు,

## రాష్ట్రస్థాయిలో 466 సాధించిన పూజిత

**- చదువుల రాణి - మండల ప్రజలు హర్షం వ్యక్తం చేసిన పూజిత**



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్. 23:** మండల కేంద్రానికి చెందిన పెనం యాదగిరి ధనలక్ష్మి దంపతుల చిన్న కుమార్తె పెండెం పూజిత వరంగల్ పట్టణంలోని ఉర్సుగుట్ట ప్రాంతానికి చెందిన జ్యోతిబాపూలే జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం ఫోర్సులో చేరి 470 మార్కులకు 466 మార్కులు తెచ్చుకొని రాష్ట్ర స్థాయిలో నిలిలిచింది. పల్లెటూరుకు చెందిన కడు బీద కుటుంబానికి చెందిన కుటుంబంలో పుట్టిన పూజిత తన బీద తనాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాగైనా ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఉద్దేశ్యం తో మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి అనే ఉద్దేశంతో కక్ష కట్టింది.

## ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు నూతన ప్రమాణ స్వీకారానికి మండల ఆర్యవైశ్యులు తరలిరావాలి

**- మండల అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**

**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 23:** ఈనెల 25న మహబూబాద్ జిల్లా నూతన అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు.ప్రమాణ స్వీకారం ఉన్నది కావున ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో తరలి రావాలి అనిమండల అధ్యక్షులు చౌడవరపుశ్రీనివాస్ ఆర్యవైశ్యులను కోరారునరసింహులపేట మండలంలోని 22 గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్యవైశ్యులందరూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం ఈనెల 25న మరిపేడ భార్గవి ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం ఉన్నట్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చౌడవరపు శ్రీనివాస్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు ఈ ప్రమాణ స్వీకారానికి అందరూ రావాలని ఆయన కోరారు మన ఆర్యవైశ్య సోదరులు ఈ ప్రమాణ స్వీకారానికి వచ్చి పలు సమస్యలు నూతన అధ్యక్షులకు తెలుపగలరు ఆయన కోరారు ఈ ప్రమాణ స్వీకారానికి ఆర్యవైశ్యరాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు



# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**తొలి అక్షరం/పాపన్నపేట ఏప్రిల్ 23:** ఒంటిపై పెట్రోల్ పోసుకొని గాయాలతో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం గ్రామానికి చెందిన అవుసుల శ్రీకాంత్ (24) స్వర్ణకారుడుగా పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 21న రాత్రి ఇంట్లో భార్య, తల్లికి మధ్య సంసార విషయంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది. ఇద్దరిని ఏమి అనలేక మనస్తాపం చెందిన శ్రీకాంత్ వంటింట్లోకి వెళ్లి అక్కడ ఉన్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఏఐ టెక్నాలజీ ఉపయోగించి భద్రత పెంచాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్‌లోని పర్యా టక ప్రాంతమైన పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో అనేక మంది టూరిస్టులు మరణించడం జరిగిందని సామాజికవేత్త నీల రవీందర్ ఒక ప్రకటనలో ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామన్నారు , కాల్పుల్లో మరణించడం మరియు గాయపడిన సంఘటన చాలా బాధాకరమైనది, ఖండించదగినది మరియు ఆందోళనకర మైనది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు తీసుకొని నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఏ ఐ టెక్నాలజీ ద్వారా మరింత భద్రతను పెంచాలని అన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం

**- జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తునాను..**

**-శ్రీ కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** పహల్గాం సమీపంలో దాదాపు 26 మందిని పొట్టన బెట్టిన ఉగ్రవాదులుఎలాంటి సిద్ధాంతం లేని ముష్కర మూక సాధారణ పౌరులను చంపడం దుర్మార్గపు చర్య. ప్రజల ప్రాణాలను బలిగొనాలని ఏ మతము సిద్ధాంతం చెప్పదు. ఉగ్రదాడికి దిగిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి. ఉగ్రదాడిలో తమ ఆత్మీయుల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. స్వాతి రెడ్డి శ్రీ కాకతీయ హైస్కూల్ ప్రిన్సిపాల్

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్23:** మహబూబా బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్, మహబూబా బాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సెషన్స్ జడ్జి శ్రీ మొహమ్మద్ అబ్దుల్ రఫీ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ న్యాయమూర్తి కి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించి శాఖ పరమైన కొన్ని అంశాలపై చర్చించారు. రూరల్ సీఐ సరవయ్య, డీసీఆర్బి సీఐ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై జీనాథ్ కుమార్,కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి అవగాహన సదస్సు



**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 23:** మండల కేంద్రం రైతువేదికలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.విరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు, ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు,భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వేకేంద్రీకరణలు ) చేయడం జరుగుతుందన్నారు, గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారాలు, అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు, నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు,ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు,భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు, తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ నాగరాజు. ఎంపీడీవో యాకయ్య. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నరసింహామూర్తి. వ్యవసాయ శాఖ అధికారివినయ్ కుమార్ స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, సుధాకర్. తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యల సత్వర పరిష్కారానికి "భూభారతి" భూమిఉన్న ప్రతిఒక్కరికీ 'భూ భారతి' చట్టంతో న్యాయం: డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రనాయక్



**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 23:** భూసమస్యల సత్వర పరిష్కారంకోసం "భూభారతి" చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రనాయక్ అన్నారు. మండలాల్లోని రైతు వేదికల్లో "భూ భారతి"అవగాహన సదస్సు మాట్లాడుతూ. భూ భారతి చట్టంద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి,భవిష్యత్ తరాలకు భూహక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధానలక్ష్యమని తెలిపారు. భూమికలిగిన ప్రతి ఒక్కరికీ,భూభారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూసమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని,అలాంటి భూభారతి చట్టంకింద ఎటువంటి భూసమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కార మవుతాయని తెలిపారు. భూకబ్జాలు,అక్రమాలు,వివాదాలను తొలగించి,రైతులకు భద్రతకల్పించేందుకు ఈచట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు.రైతులు తమభూములకు సంబంధించి పూర్తిసమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతికపరిజ్ఞానంతో భూరికార్డులను నూతనంగా నమోదుచేస్తారన్నారు. ఈచట్టం అమలుతో భవిష్యత్తులో భూసంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. అనంతరం కళ్యాణి లక్ష్మం చెక్కులు 24 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీద పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సిహెచ్ నాగరాజు. ఎంపీడీవో యాకయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్. సోషల్ మీడియా ఇన్చార్జ్ సతీష్. తోట సురేష్ వివిధ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు అధికారులు,సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు,రైతు సంఘాలనాయకులు,సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# పహల్గం ఉగ్రదాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి

- **ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అనిచి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరిన అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** ప్రశాంతత వాతావరణంతో, నిండు పర్యావరణంతో ఆహ్లాదాన్ని పంచే కాశ్మీర్ లోయలోని పహల్గం ప్రాంతంలో పర్యాటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్ర దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. పహల్గం ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలిచి వేసిందని, ఉగ్రదాడిలో 27 మంది సామాన్య పౌరులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషాద సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం శాంతితో, ప్రశాంత వాతావరణం ఉన్న దేశంలో ఉగ్రవాదులు అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని, అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని హెచ్చరించారు. దేశంలోని సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామానికి చెందిన పున్నం పద్మ- శ్రీనివాస్ ల కుతూరు స్వర్ణలత బిసంపత్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల మహిపాల్ రెడ్డి, సాయి కృష్ణ,చెన్నకేశవులు, పెండ్యాల హరిప్రసాద్,మాదాటి శ్రీనివాస్, చిన్నకోర్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్, చింతల వేణుగోపాల్, బత్తిని ఎల్లయ్య, కొయ్యడ రాజు, ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ఐసి, ఆత్మకూరి సారంగపాణి, గంగపురి రాము, బోడ లాలు,తొగరు రాజు,పడాల రాజు, కొయ్యడ ఐలయ్య,అన్న బోయిన పెద్దరాజు,కాసాని వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- **ప్రజల వద్దకు పాలన పేదలకు సంక్షేమ ఫలాలు అందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**





**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 23:** ప్రతి పేద వాడి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరయ్యారు. లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని అందరిని ఆదుకోవడమే ఈ ప్రభుత్వ యొక్క లక్ష్యం అని వారు తెలిపారు. త్వరలోనే అన్ని రంగాలను మరింత అభివృద్ధి చేకూర్చుతామని వారి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని వారు ఆశ భావం వ్యక్తం చేశారు. సంవత్సరకాలంలోనే డోర్నకల్ నియోజకవర్గాలు అనేక రంగాలుగా అభివృద్ధి చేశానని వారు తెలిపారు. అర్హులైన వారికి ప్రతి పేద ప్రజలకు సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు. మండల కేంద్రాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు ఎంపీడీవో యాకయ్య ఎస్సై సురేష్ వ్యవసాయ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదీ మానవత్వంపై దాడి

- **కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**
- **పహిల్గాం ఘటనపై తీవ్ర విచారం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడిగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు. పహిల్గాం ఘటనలో ఉగ్రవాదులు అమాయక పర్యటకులను దారుణంగా చంపడం తీవ్రమైన నేరమని విశాల ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది టూరిజానికి, ఎకానమీకి సంబంధించిన వ్యవహారం కాదు, మానవత్వానికి మచ్చ అని ఖండించారు. అందరూ సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం" అని ఆమె అన్నారు. టూర్జిస్టుల తప్పేమిటి? ఇక్కడ పర్యటించడానికి వచ్చారు. పర్యాటకులు, వారి కుటుంబాలకు తాము సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో దాదాపు 30 మంది వరకు మృత్యువాత పడ్డారని మరి ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన చెందారు. ఉగ్రదాడులకు ప్రతిగా ఆర్మీ తీసుకునే చర్యలకు తామంతా అండగా నిలుస్తామని తెలిపారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదని, అవసరమైతే తామంతా ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఆర్మీకి బాసటగా నిలుస్తామని, మానవతావాదానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ దుఃఖం మరియు ఆగ్రహ సమయంలో ఉగ్రవాదుల స్థానం ఎక్కడ ఉందో చూపించడానికి ప్రపంచం మొత్తం కలిసి రావాలని ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి ఇటువంటి ఉగ్రవాదం ప్రపంచంలో ఎక్కడైనా ఉంటే దానిని తుంచి వేయాలని ఈ అవమానియా ప్రవర్తన ద్వారా అమాయక ప్రజల జీవితాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధితుల కుటుంబాలకు ఆత్మస్థైర్యం కోసం అందరూ ప్రార్థించాలని విశాల శ్రావణ్ రెడ్డి కోరారు.

# పహల్గంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్న ఎన్ఎంఆర్ యువసేన బీసి మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ

- **ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అనిచి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి**

**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 23:** ప్రశాంతత వాతావరణంతో, నిండు పర్యావరణంతో ఆహ్లాదాన్ని పంచే కాశ్మీర్ లోయలోని పహల్గం ప్రాంతంలో పర్యాటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్ఎంఆర్ యువసేన బీసి మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ తెలిపారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని అన్నారు. పహల్గం ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలిచి వేసిందని, ఉగ్రదాడిలో 27 మంది సామాన్య పౌరులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషాద సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం శాంతితో, ప్రశాంత వాతావరణ%శీ% ఉన్న దేశంలో ఉగ్రవాదులు అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని, అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని హెచ్చరించారు. దేశంలోని సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని అన్నారు.



# రైతుల కళలు నెరవేరడం కోసమే" భూ భారతి"

- భూ భారతిపై అవగాహన సదస్సు..
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..
- భూ భారతి పై అవగాహన సదస్సు..





**తొలి అక్షరం/ నెల్లికుదురు/ఏప్రిల్ 23:** తమ భూములు తమకు రిజిస్ట్రేషన్ విధానంలో సులువ పద్ధతిలోరైతుల కలలు నెరవేర్చడం కోసం భూభారతి విధానం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా మెజిస్ట్రేట్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ అన్నారు.బుధవారంఇనుగుర్తి,నెల్లికుదురు మండలల పరిధిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు మండల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.విరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఏడి ల్యాండ్ సర్వే ఏ.నరసింహమూర్తి, స్థానిక తాసిల్దార్లు రవీందర్, కె రాజు, ఎంపిడిఓలు హరిప్రసాద్, బాలరాజులి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు, ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు, భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వేకేంద్రీకరణలు ) చేయడం జరుగుతుందన్నారు, గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారాలు, అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు, నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు,ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు,భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు, తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు,రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025, మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు,ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, మండలవ్యవసాయ అధికారి యాష్మిన్, డిప్యూటీ తాసిల్దారు తరంగిణి,పంచాయతీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కొమురవెళ్ళి మణిదీప్ సంచలనం

- 467 మార్కులతో చరిత్ర సృష్టించిన మణిదీప్
- అద్భుత ప్రతిభకు నిదర్శనం మణిదీప్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ తొర్రూరు ప్రతినిధి(సాంబ), ఏప్రిల్23:** తెలంగాణ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో హైదరాబాద్ కొండాపూర్ లోని నారాయణ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలకు చెందిన ఒక విద్యార్థి అపూర్వమైన విజయం సాధించి చరిత్ర సృష్టించాడు.తన అద్భుతమైన ప్రతిభతో ఏకంగా ఎంపీసీ విభాగంలో 467 మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. కొమురవెళ్ళి సంతోష్ కుమార్ కుమారుడు కొమురవెళ్ళి మణిదీప్ తన చదువు పట్ల అంకితభావం,నిరంతర శ్రమతో ఈ అసాధారణ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రణాళికాబద్ధంగా చదువుతూ అన్ని సబ్జెక్టుల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.ఫలితాలు వెలువడిన రోజు, ఆ విద్యార్థి సాధించిన మార్కులు చూసి కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉపాధ్యాయులు ఆనందంతో మునిగిపోయారు. పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు కొనియాడారు.ఈ సందర్భంగా తొర్రూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మణిదీప్ నీ అభినందించి హర్షం వ్యక్తం చేశారు.ఈ విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తూ..అతని అద్భుతమైన ప్రతిభకు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా కుర్తివాడ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- అభినందించిన ఎంఈఓ ప్రతాప్ రెడ్డి




**తొలి అక్షరం/పాపన్నపేట, 23 ఏప్రిల్:** మండల పరిధిలోని కుర్తివాడలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం సాయంత్రం గ్రామంలో బతుకమ్మ, బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలకు చేరుకొని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడి పాడి తల్లిదండ్రులకు, అతిథులకు మరియు గ్రామస్తులకు కనువిందు చేశారు. ఎంతో ఉత్సాహంగా కొనసాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం రంగులమయంగా, కనులవిందుగా కొనసాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత బోధన జరుగుతుందన్నారు. కుర్తివాడ మంచి మేధావులు ఉన్న గ్రామం అన్నారు. విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారని అభినందించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ్యా నాయక్ ఆధ్వర్యంలో అతిథులకు సన్మానం చేశారు. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, నవీన్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది జనార్ధన్, శ్రీనివాస్, మల్లేశం, లావణ్య, స్వప్న,గ్రామ పెద్దలు,యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో మెరిసిన "గిరిజన ఆణిముత్యాలు"

- బిజెపి యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ, మదన్ లాల్ నాయక్





**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్ 23:** ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యున్నత మార్కులను సాధించి రత్తి రాం తండాకివన్నె తెచ్చారని బిజెపి బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ మదన్ లాల్ నాయక్ విద్యార్థులను అభినందించారు. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో గిరిజన విద్యార్థులను ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా మదన్లాల్ మాట్లాడుతూ రత్తి రామ్ తండాకు చెందిన కి సునీత ( 461), మహేష్ బాబు (462)యాకూబ్ (460)లు నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టి విజ్ఞను మించిన మరో ఆయుధం లేదని సంకల్పంతో చదివి మంచి మార్కులు తేవడం మా తండా ప్రజలకు గర్వకారణమైన విషయమని, భవిష్యత్తులో ఇలాగే మంచిగా చదివి ఉన్నతమైన శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ మనం చదివితే మన తలరాత ఆదుకోవడమే కాకుండా మన తలరాత మారితే, తరాల తలరాత మారుతుందనే పూర్తితో చదవాలన్నారు. చదువులో అత్యధిక మార్కులు సాధించి ప్రతి కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బుజ్జి సెట్రం నాయక్, మాజీ వార్డ్ నెంబర్ రంగనాయక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌లో ప్రథమ సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి

- ప్రదీప్‌ని శాలువాతో సత్కరించిన వెలాసిటీ కాలేజీ యజమాన్యం పొన్నం రాజు
- విద్యార్థి యొక్క అత్యుత్తమ ప్రతిభ ఇంటర్మీడియట్ లోనే తెలుస్తుంది.
- వరంగల్ జిల్లా లైవ్ అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్.


**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం చెందిన మామిడి తోట తండా రెడ్లవాడ మాలోత్ శ్రీనివాస్ కుమారుడైన మాలోత్ ప్రదీప్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో వెలాసిటీ కాలేజీలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది. 463/ 470 మార్కులకు గాను ప్రథమ విద్యా సంవత్సరం లో ఉత్తమమైన ప్రతిభను కనబడచడం జరిగింది, అందుకుగాను వెలాసిటీ యాజమాన్యం పొన్నం రాజు మరియు వరంగల్ లైవ్ అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ తెలుగు టీచర్ ఊడుగుల శ్రీకాంత్, పి ఈ టి భూక్య సురేష్, శేఖర్ మాస్టర్, భూఖ్య నరేష్, మాలోత్ శ్రీనివాస్, బోకే మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులను కొనసాగించే క్రమంలో ప్రతి విద్యార్థికి ఎంకరేజ్మెంట్ తనలో ఉన్న ప్రతిభను తనకు గుర్తుచేసే విషయంలో తప్పనిసరిగా అవసరం. అలాంటప్పుడు అద్భుతమైనటువంటి ఫలితాలు వస్తాయని వెలాసిటీ యాజమాన్యం పొన్నం రాజు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా లైవ్ అధ్యక్షులు మాల దేవేందర్ నాయక్ కూడా ఉత్తమమైనటువంటి ఫలితాలు గ్రామీణ ప్రాంతం నుండి మరియు మట్టిలో మాణిక్యాలు గిరిజన బిడ్డ అయినటువంటి మాలోత్ ప్రదీప్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మేము ఐక్యంగా నిలుస్తాము


- కేటిదొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి. కొవ్వొత్తుల నివాళి

**తొలి అక్షరం/గద్వాల/కేటిదొడ్డి:** పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ, జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలో కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు. టిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణరెడ్డి.ప్రతిఘటన,ఐక్యత, బిఆర్ఎస్ నాయకులు.పహల్గామ్ అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల నివాళి.కార్యకర్తల సమావేశానికి ముందుగా,బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వరకు గంభీరమైన కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు,ఇటీవలి పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.తోటి బిఆర్ఎస్ నాయకులు మరియు మద్దతుదారులతో కలిసి,పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని,ఖండిస్తున్నాము.మేము ప్రతిఘటిస్తున్నాము. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తాము. అని తెలియజేశారు.గాజుల కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కవాతు సంఘీభావం,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన మరియు న్యాయం కోసం అని పిలుపునిచ్చారు.



# పహల్గాం ఘటన అత్యంత బాధాకరం

- ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలి
- తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మానపాటి ప్రదీప్ కుమార్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** పహల్గాం ఘటన అత్యంత బాధాకరం అని మానపాటి ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. భారత పర్యటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి సుమారు 30 మంది వరకు చంపివేయడం ఉగ్రవాదుల దుశ్చర్య క్షమించరాన్ని నేరమని మానపాటి ప్రదీప్ కుమార్ తెలిపారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం కృషి చేయాలని సూచించారు. భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఈ ఘటనను ఉగ్రవాదులు కుట్రలు పన్నా రని అనుమానం వ్యక్తం చేశారు. భారతదేశంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండడం జీర్ణించుకోలేక దేశంలో మతకల్లోలం సృష్టించేందుకు కొందరు విదేశీయులు కుట్ర పన్నారని వారిని కేంద్ర ప్రభుత్వం విడిచిపెట్టకూడదని కోరారు. భారతదేశంలో ప్రతి పౌరుడు దేశానికి ఇలాంటి సమయంలో అండగా నిలబడతాడని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలతో తమ ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. పర్యటకులను హత్య చేయడం భాధకరం దీనిని కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోకూడదని ఉగ్రవాదులను అంతమొందించాలని మానపాటి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఎవరిని కుట్రలు పన్నినా భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదని మతాల మధ్య చిచ్చు పెట్టలేరని హెచ్చరించారు. దేశం లోని ప్రతి పౌరుడు అండగా నిలబడి ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదులను దేశం నుండి తరిమికొట్టే వరకు వెనకడుగు వేయకూడదని పిలుపునిచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ తెలిపారు.

# ఉగ్రవాదంపై ప్రతీకారం తప్పదు

- షాద్ నగర్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ
- పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలు
- త్వరలో గట్టి జవాబిస్తాం..
- ఉగ్రవాదులకు హిందూ సంఘాల వార్నింగ్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి మెయిన్ రోడ్డు ద్వారా స్థానిక చౌరస్తాకు కోవత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా హిందూ వాహిని, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ, బిజెపి, ఇతర అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేంద్ర ప్రభుత్వానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిరసన ప్రదర్శనను ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ







సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్న వారిని ఉపేక్షించేది లేదని, త్వరలోనే భారత్ గట్టి జవాబిస్తుందని హెచ్చరించారు."ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిస్తాం అని చెప్పారు. ఉగ్రవాదుల వెనుక ఉండి కుట్రలు నిడిపిస్తున్న వారిని సైతం టార్గెట్ చేస్తాం" అని అన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. దాడికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు. భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంఘీభావంగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి చర్యలను భారత ప్రజలు ఉపేక్షించబోరని దీనికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అత్యంత పాషవికంగా భారత ప్రజలను కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా ఉగ్రవాదులు పర్యాటకుల వస్త్రాలు విప్పి వారు ఏ మతం వారు గుర్తించి మరి వేటాడి చంపారని శ్రీ వర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు హిందు వాహిని చెట్ల వెంకటేష్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్, యువ మోర్చా నాయకులు వంశీకృష్ణ, నాగిళ్ల ప్రభాకర్, మఠం రాచయ్య, మల్చలం మురళి, హిందూ వాహిని రమేష్, బీసీ సేన అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప జిల్లా యువజన అధ్యక్షులు శివ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షుడు బాస వరలక్ష్మిఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జలజ ఫరూక్ నగర్ మేకల వెంకటేష్,చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు జయ తదితరులు పాల్గొన్నారుటౌన్ అధ్యక్షురాలు కాటన్ భాగ్యలక్ష్మి గౌడ్, మరియు బజరంగ్ దళ్ కార్యకర్తలు విశ్వహిందూ పరిషత్ నాయకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

**- జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చడానికి ప్రయత్నం చేయాలి - డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్23:** ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టి జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చడానికి ప్రయత్నం చేయాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ రామన్నపేట అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ప్రోగ్రాంలో పర్యటించి ఇమినైజేషన్ సెషన్ పర్యవేక్షించారు.అనంతరం ఇమినైజేషన్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగినది. ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు,బంక విరోచనాలు,చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయసు వచ్చువరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని అన్నారు.ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించి వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని తెలిపారు.ప్రతి ఆరోగ్య మందిరంలో ఓఆర్ఎస్ కార్నర్ నిర్మించాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకురాలు నర్మద,ఆరోగ్య కార్యకర్త సులోచన,ఆశా కార్యకర్త సోనీ,అంగన్వాడి కార్యకర్త స్వరూప పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/మహా ముత్తారం :** మండలంలోని గండిగామారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయానికి దుద్దిల్ల శ్రీధర్ బాబు 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ నాయకులు రాజు యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతి బానోతు సింధు అద్భుత ప్రతిభ



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 23:**ఖమ్మం జిల్లా అజయ్ తండా గ్రామానికి గర్వకారణమైన కీర్తిఇంటర్ మొదటి సంవత్సరంలో 464 సాధించిన సింధు ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలానికి చెందిన అజయ్ తండా గ్రామ గిరిజన యువతి బానోతు సింధు తన ప్రతిభను చాటుకుంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఆమె 470 మార్కులలో 464 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచింది. ఈ అత్యుత్తమ ఫలితం ఆమె కుటుంబానికి మాత్రమే కాదు, సంపూర్ణ గ్రామానికే గర్వకారణమైంది.సింధు మాజీ సర్పంచ్ బానోతు పార్వతి – శంకర్ దంపతుల కుమార్తె. చిన్ననాటి నుంచే విద్యపై అపారమైన ఆసక్తి చూపిస్తూ, దృఢ సంకల్పంతో చదువులో ఉత్తమ ప్రతిభను కనబర్చింది. క్రమశిక్షణ, నిరంతర అధ్యయనమే ఆమె విజయ రహస్యం. తన స్వప్నాలను నిజం చేసుకోవడంలో ఆమె వేసిన ప్రతి అడుగు ఆశావహంగా నిలిచింది.గ్రామస్థులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఆమెను హర్షధ్వానాలతో అభినందిస్తున్నారు. "సింధు విజయం ప్రతి గిరిజన యువతికి ప్రేరణగా నిలుస్తుంది. ఈమె కృషి, పట్టుదల చూసి మరికొంతమంది విద్యార్థులు నూతన ఉత్సాహంతో ముందుకు సాగగలుగుతారు," అని వారు వ్యాఖ్యానించారు.సింధు మాట్లాడుతూ:"ఇది ఇంకా ప్రారంభం మాత్రమే. నాకు అందిన ప్రతి శుభాకాంక్ష, ఆశీర్వాదాన్ని నేను స్ఫూర్తిగా తీసుకుంటాను. నా కృషి ఇప్పటితో ఆగదు – ఇది సుదీర్ఘ ప్రయాణానికి తొలి అడుగు. నా ఈ విజయానికి నా తల్లిదండ్రుల సహకారం అమూల్యం. ముఖ్యంగా నా నాన్నగారు ఎప్పుడూ నా వెంట నిలిచారు, నన్ను ప్రోత్సహిస్తూ, ఆశావాదాన్ని నింపుతూ ఉన్నారు. నా కృషికి బలమయ్యారు. ఈ విజయాన్ని మొత్తం నా కుటుంబానికి అంకితం చేస్తున్నాను. నా లక్ష్యం పెద్దది – మంచి విద్యను పొందడం మాత్రమే కాదు, మంచి మనిషిగా ఎదగడం. నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నా గ్రామం గర్వపడేలా చూస్తాను," అని అంది." అంటూ ధైర్యంగా చెప్పిందిప్రస్తుతం సింధు ఉన్నత విద్యను లక్ష్యంగా పెట్టుకొని, మరింతగా మెరుగైన భవిష్యత్తు నిర్మించేందుకు ముందడుగు వేస్తోంది. ఆమె ఈ విజయం ద్వారా గిరిజన సమాజంలోని పటిమను ప్రపంచానికి చాటిచెప్పింది. ఇది ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

## బైసరన్ లోయ ఉగ్రదాడి పట్ల శోకసంతప్తులమైన క్యాండిల్ మార్చ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్23:** కాశ్మీర్‌లో జరిగిన అమానుషమైన ఉగ్రదాడి బాధాకరం.అమాయక ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటన దేశాన్ని తీవ్రంగా కదిలించింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భారతీయ విదేశీ పర్యటకులు. నివాళులర్పించేందుకు మరియు మానవత్వానికి గౌరవం కల్పించేందుకు మహబూబాబాద్ వక్ఫ్ బోర్డు పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో క్యాండిల్ మార్చ్ నిర్వహించబడినది.ఈ క్యాండిల్ మార్చ్ ద్వారా మేము శాంతి సందేశాన్ని విస్తరించాలనే లక్ష్యంతో, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం అంతటా ఐక్యతను ప్రదర్శించాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం. ఇస్లాంలో ఉగ్రవాదానికి స్థానం లేదు.ఈ క్యాండిల్ మార్చ్ లో జేఏసీ కన్వీనర్ మొహమ్మద్ ఇక్బాల్, మొహమ్మద్ ఫరీద్, మొహమ్మద్ ఫజల్, ముఫ్తీ ఆలం గీర్ సాబ్, సయ్యద్ ఆదిల్,బుల్లెట్ ఇమాం, మోసిన్, మౌలానా సాజిద్ ఇమాముద్దీన్,సయీద్, గయాజ్ , అష్రఫ, ఫాజిల్ ఇస్మాయిల్ నాయక్,దిలావర్.అబ్దుల్ నయీం ఫిరోజ్,మొహమ్మద్ జాకీర్,ఇమ్రాన్,యాకూబ్, రియాజ్,ఆస్కర్,జహీరుద్దీన్,వాహెద్,రియాజ్, నాసర్, రహీం,అఫ్సర్,బాబు, జాకీర్,జావీద్, ఖాజా,కాలీం, నయీమ్,అబ్దుల్ సత్తార్,జహీర్ ఇర్ఫాన్,షేరు,ఆరీఫ్, సాబిర్, పాషా,ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన హాసినిని సన్మానించిన క్రాంతి హై స్కూల్ యాజమాన్యం

- డబ్బులు ప్రామాణికం కాదు అత్యుత్తమ చదివే ముఖ్యం.
- వరంగల్ జిల్లా లైవ్ అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్
- మట్టిలో మాణిక్యాలు గ్రామీణ ప్రాంతంలోనే ఉంటారు
- క్రాంతి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్






**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో 10వ,తరగతి వరకు చదివిన విద్యార్థిని కొయ్యడ హాసిని ని రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన హాసిని కీ క్రాంతి హై స్కూల్ యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్,పి,ఈ, టి భూఖ్య సురేష్, ఊడుగుల శ్రీకాంత్ తెలుగు టీచర్లు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన హాసిని ని శాలువాతో, పూల బుకేతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లైవ్ అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్,మాట్లాడుతూ డబ్బు అనేది కేవలం విలువలు ఇస్తుంది.చదువు మాత్రం అన్నివేళలా అద్వితమైనటువంటి స్థానానికి తీసుకెళ్లడం జరుగుతుంది. కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమయ్యేటువంటిది చదువు ఒకటి మాత్రమే చదువుకు విలువని ఇచ్చినటువంటి వాళ్ళు అత్యున్నత నటువంటి స్థానాలను అధిరోహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

## సిబ్బంది సమయపాలనతో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

- సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్23:** సిబ్బంది సమయపాలనతో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తూ..సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు హెచ్చరించారు.ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలు మహేశ్వరం నర్సంపేట లలో పర్యటించి వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వివరించడం జరిగింది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ,ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు ప్రోత్సహించాలని కోరారు.అనవసరమైన సిజేరియన్లు జరగకుండా గర్భిణీలకు వారి కుటుంబీకులకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఇమ్మైజేషన్ క్యాచ్అప్ ప్రోగ్రాములో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కోరారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని అన్నారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని



జాగ్రత్తలు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు.కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని పేర్కొన్నారు.వైద్యాధికారులు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగింది.ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ పై ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ORS కార్నర్ పెట్టాలని తెలిపారు.ప్రజలు అవసరం అయితే బయటికి వెళ్లాలని వెళ్లిన సమయంలో తలకు రూమాలుగాని పూర్తిగాని ధరించాలని తెలిపినారు వడదెబ్బకు గురి అయిన వ్యక్తి వెంటనే ఇంటిలోని నిమ్మరసం గంజి కొబ్బరినీళ్లు మజ్జిగ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య ఆరోగ్య సిబ్బంది సహాయంతో ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని డాక్టర్ సలహా మేరకు చికిత్సలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్,డాక్టర్ శ్రవణ్ కుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు రామలింగయ్య, ఎల్డి కంప్యూటర్ నాగరాజు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.